


# ఎల్లో సింగం

YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 298 | పేజీలు 10 | వెల 4/- | సోమవారం 13 అక్టోబర్ 2025




# కల్తీకి చెక్

## - 'సురక్ష' యాప్‌తో సీఎం బులెట్




కల్తీ మద్యం వ్యాపారానికి ఇక ఉపశమనం కాదన్న స్పష్ట సంకేతంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం క్యాంప్ కార్యాలయంలో 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' మొబైల్ యాప్‌ను ఆవిష్కరించి, నకిలీ మద్యంపై శరవేగ దాడి ప్రారంభమైందని ప్రకటించారు. యాప్ ద్వారా వినియోగదారులు బార్‌కోడ్ స్కాన్ చేయగా ప్రతి బాటిల్‌కి చెందిన తయారీ, బ్యాచ్, సరఫరా వివరాలు ఒక క్లిక్‌లో చూడగలుగుతారు. ఈ టెక్నో-దాడితో బెల్ట్ షాపుల, నకిలీ సరఫరాలపై పురోగ నియంత్రణ అమలవ్వబోతోంది.

- ఇకపై తప్పించుకోవడం అసాధ్యం!
- నకిలీ మద్యం అరికట్టేందుకు 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్
- ప్రజల చేతిలోనే రక్షణ ఆయుధం
- సిట్ దర్యాప్తుతో వాస్తవాల వెలుగు
- ఆఫ్రికా శైలి కల్తీకి ఏపీలో దిగుమతి?
- శవ రాజకీయాల వెనుక అసలైన దొంగలు: సీఎం కౌంటర్
- టెక్నాలజీతో పారదర్శక ఎక్సైజ్ పాలనకు శ్రీకారం
- మీడియాకు వెల్లడించిన సీఎం చంద్రబాబు

# రేపు గూగుల్‌తో చరిత్రాత్మక ఒప్పందం

## - సీఎం చంద్రబాబు



**అమరావతి, అక్టోబర్ 12(ఎల్లో సింగం):** గూగుల్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేపు ఢిల్లీలో చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకోబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ ఒప్పందం తన రాజకీయ జీవితంలో ఒక అపూర్వ ఘట్టమని ఆయన అభివర్ణించారు. ఇది రాష్ట్రానికే కాక దేశానికీ గౌరవాన్ని తీసుకొచ్చే ప్రతిష్టాత్మక సంఘటన అని పేర్కొన్నారు. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ క్లస్టర్ రాష్ట్రానికి సాంకేతిక రంగంలో కొత్త దిశను సూచించనుందని సీఎం వెల్లడించారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు, ప్రపంచ స్థాయి డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో విశాఖను దేశంలో అతిపెద్ద డేటా హబ్‌గా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. "ఒక్కో ఇటుక వేసుకుంటూ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను మళ్లీ నిర్మిస్తున్నాం," అని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా, పెట్టుబడులపై కొందరి నెగటివ్ రాజకీయం ఖండిస్తూ, "పెట్టుబడులను అడ్డుకోవడం ఫ్యాషన్ అవుతోంది. ఇలాంటి వారిని ఉపేక్షించం," అని ఆయన స్పష్టం చేశారు. నవంబర్‌లో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్ కు ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానిస్తున్నట్లు పేర్కొంటూ, ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావడానికి ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అంతేకాకుండా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలో విద్యా కరిక్యులమ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సైన్స్ కు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

# ఆర్థిక రాజధానిగా విశాఖ

## - లోకేశ్ గ్రాండ్ విజన్




- పదేళ్లలో విశాఖ.. హైదరాబాద్‌ను మించేది!
- భారతపు అతిపెద్ద ఎఫ్‌డీఐ - విశాఖకు గౌరవం
- ఏఐ డేటా సెంటర్‌తో టెక్ రివల్యూషన్
- 5 లక్షల ఐటీ ఉద్యోగాలు.. యువతకు శుభవార్త
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో స్టీల్ ప్లాంట్ సేఫ్..
- ప్రజల మెజారిటీ + పెట్టుబడిదారుల విశ్వాసం = విజయం
- ఇతర దేశాలతో పోటీ.. ఏపీ గ్లోబల్ రంగంలోకి
- విశాఖ ప్రజల స్ఫూర్తికి లోకేశ్ సెల్యూట్
- డేటా సెంటర్ శంకుస్థాపనలో మంత్రి లోకేష్

# విశాఖ ఆర్థిక రీజియన్ బలోపేతం

## - 5 లక్షల ఐటీ ఉద్యోగాల హామీ



- భారీ పెట్టుబడులు: 10 లక్షల కోట్లు ఒప్పందాలు
- టీసీఎస్, గూగుల్ తదితర సంస్థలతో టెక్ విప్లవం
- ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ లక్ష్యానికి విశాఖ ట్రిలియన్
- సీఐఐ సదస్సు: భారీ ఆర్థిక ప్రకటనలు రాబోతున్నాయి
- వైసీపీకి 16 నెలల్లో భారీ మెడలు.. పరిశ్రమల పుంజు
- ప్రజలు ఇచ్చిన మెజారిటీ, అభివృద్ధికి స్పష్టమైన మెసేజ్
- మీడియా సమావేశంలో మంత్రి లోకేష్

# క్రికెట్ స్టేడియంలో లోకేశ్ సందడి

- 'ఏ-గ్యాలరీ స్టాండ్'కు మిథాలీ రాజ్ పేరు
- 'మూడో నెంబర్ గేట్'కు రావి కల్పన పేరు
- ఐసీసీ ఛైర్మన్, లోకేష్‌తో ఆవిష్కరణ
- భారత్-ఆస్ట్రేలియా మహిళల మ్యాచ్ వీక్షణ




**విశాఖ, అక్టోబర్ 12(ఎల్లో సింగం):** విశాఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ పేరుతో 'ఏ-గ్యాలరీ స్టాండ్'ను, క్రికెటర్ రావి కల్పన పేరుతో 'మూడో నెంబర్ గేట్'ను ఐసీసీ ఛైర్మన్ జై షాతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం భారత-ఆస్ట్రేలియా మహిళల వన్డే మ్యాచ్‌ను ఇద్దరూ కలిసి వీక్షించారు. కార్యక్రమంలో బీసీసీఐ అధ్యక్షులు మిథున్ మన్హాస్, ఏసీఏ అధికారులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం గుట్టురట్టు

- ఇకపై తప్పించుకోవడం అసాధ్యం!
- నకిలీ మద్యం అరికట్టేందుకు 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్
- ప్రజల చేతిలోనే రక్షణ ఆయుధం
- సిట్ దర్యాప్తుతో వాస్తవాల వెలుగు
- ఆఫ్రికా శైలి కల్తీకి ఏపీలో దిగుమతి?
- శవ రాజకీయాల వెనుక అసలైన దొంగలు: సీఎం కౌంటర్
- టెక్నాలజీతో పారదర్శక ఎక్సైజ్ పాలనకు శ్రీకారం
- మీడియాకు వెల్లడించిన సీఎం చంద్రబాబు






**అమరావతి, అక్టోబర్ 12(ఎల్లో సింగం):** నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ తెచ్చామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత పాలకులు ఎక్సైజ్ శాఖను సర్వనాశనం చేశారని... ఇప్పుడు దాన్ని గాడిలో పెట్టినా... వారసత్వంగా వచ్చిన సమస్యలను కూడా అధిగమించేందుకు టెక్నాలజీ వినియోగంతో యాప్ రూపొందించినట్టు సీఎం వెల్లడించారు. అలాగే కల్తీ మద్యంపై దర్యాప్తునకు ఐదుగురు అధికారులతో సిట్ ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యాప్ పనితీరును వివరించడంతోపాటు కల్తీ మద్యం కట్టడికి తీసుకుంటున్న చర్యలు.. మద్యం విషయంలో కొందరు చేస్తున్న కుట్రలను ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..."కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్యల్లో నకిలీ మద్యం ఒకటి. గత ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఏరులై పారించింది.. వ్యవస్థీకృతం చేసింది. వాణిజ్య పంటలా గత  పాలకులు గంజాయిని పండించారు... గంజాయి సరఫరా చేశారు. గత ప్రభుత్వంలోని పెద్దలు... తమ మనుషులకు చెందిన కంపెనీల బ్రాండ్లనే అమ్మారు. బలవంతంగా డిస్టలరీలు హ్యాండోవర్ చేసుకున్నారు.. ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్సైజ్ వ్యవస్థను గాడిలో పెట్టాం.. బెస్ట్ పాలసీ తెచ్చాం. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై సిట్ వేశాం... విచారణ జరుగుతోంది. గతంలో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం మన రాష్ట్రానికి వచ్చేది. గత పాలనలో నాణ్యమైన మద్యం లేకపోవడం... ధరలు విపరీతంగా ఉండడంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి అయ్యేది. ఇప్పుడు అలాంటివన్నీ కంట్రోల్లో పెట్టాం. అయినా మద్యం విషయంలో ఇంకా కొందరు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారు. నేరాలు చేయడం... ఎదుటి వారిపై ఆ నేరాల్ని మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు." అని సీఎం అన్నారు.

## షాకింగ్ వాస్తవాలు తెలుస్తున్నాయి...

"ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఇప్పటివరకు 23 మంది నిందితులను గుర్తించాం. వీరిలో 16 మందిని అరెస్ట్ చేశారు. ఇబ్రహీంపట్నం కేసులో 12 మంది నిందితులను గుర్తించగా ఏడుగురిని అరెస్టు చేశారు. 4 పీటీ వారెంట్‌లు నమోదు చేశారు. ఈ కేసు మూలాల్లోకి పోతే షాకింగ్ వాస్తవాలు బయటకు వస్తున్నాయి. అరెస్టులతో మరిన్ని నిజాలు బయటకు వస్తాయి. తీగ లాగితే డొంక కదులుతోంది. దీనిపై మరింత విచారణ కోసం ఐదుగురు సభ్యులతో సిట్ వేస్తున్నాం. ములకలచెరువు ఘటన బయట పెట్టిందే మేము. అరెస్టులు చేసింది మేము.. వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వెల్లడిస్తుంది కూడా మేము. సిట్ విచారణలో అన్ని నిజాలు బయటకు వస్తాయి... ఎవరూ తప్పించుకోలేరు. ఆఫ్రికాలో నకిలీ మద్యం తయారు చేయడానికి అలవాటు పడ్డారు... ఇక్కడ అమలు చేయాలని చూస్తున్నారు. ఈ కల్తీ మద్యం వెనుక ఎవ్వరున్నా చర్యలు తీసుకుంటాం...రాజీపడే ప్రసక్తే లేదు. మా పార్టీ వాళ్లపై ఆరోపణలు ఉన్నా.. సస్పెండ్ చేశాం. కుట్రల్లో భాగంగా శవ రాజకీయాలు చేస్తున్నారు. తండ్రి చనిపోతే శవ రాజకీయం చేశారు. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం తాగి జంగారెడ్డిగూడెంలో 27 మంది చనిపోతే ఎంక్వైరీ వేయలేదు.. పోస్ట్ మార్టం కూడా సరిగా నిర్వహించలేదు. ఇలాంటి వాళ్లు ఇప్పుడు శవ రాజకీయాలు చేసి రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వాళ్లే కుట్రలు పన్నుతున్నారు... సీబీఐ ఎంక్వైరీ కావాలని అడుగుతున్నారు. ఇప్పటికే చాలా సీబీఐ కేసులున్నాయి... కాలక్షేపం చేయొచ్చని సీబీఐ విచారణ కావాలని పట్టుబడుతున్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం వల్ల చాలా మంది ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. ఏలూరులో ఒకరు చనిపోయారని చెబితే నేను అలెర్ట్ అయ్యాను.. పరీక్షలు చేయించాను. అనారోగ్య కారణాల వల్ల చనిపోయిన వాళ్లని కూడా కల్తీ మద్యంతో చనిపోయారని కుట్రలు పన్నుతున్నారు." అని ముఖ్యమంత్రి అన్నారు.

## తప్పు చేసిన వాళ్లను వదిలిపెట్టం...

"కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుంది. ఎక్కడా, ఎవ్వరితోనూ మేం లాలూచీ పడం.. తప్పు చేస్తే తన మన బేధం చూడం. వ్యాపారం చేసుకోవాలంటే చేయొచ్చు... కానీ ఒళ్లు దగ్గర పెట్టుకుని పద్ధతిగా వ్యాపారాలు చేసుకోవాలి. తప్పుడు ప్రచారాలు చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వం. వాస్తవాలుంటే చర్యలు తీసుకుంటాం... కావాలని దుష్ప్రచారం చేస్తే వదిలి పెట్టం. ఎక్సైజ్ శాఖ సిబ్బంది కూడా సరిగా పని చేయాలి. ప్రతి చోటా చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ ఉంటాయి. మద్యం ఉత్పత్తిదారుల మొదలుకుని మద్యం విక్రయాలు చేసేవారంతా పద్ధతిగా పని చేయాలి.

ఎక్సైజ్ అధికారులు కానీ.. సిబ్బంది కానీ నిర్లక్ష్యంతో ఉంటే చర్యలు తప్పవు. తప్పు చేసిన వాళ్లు ఆఫీసర్లు కావచ్చు... రాజకీయ నేతలు కావచ్చు కచ్చితంగా చర్యలు ఉంటాయి. ఈ ప్రభుత్వంలో కూడా ఇలాంటివి జరిగాయని ప్రజలను నమ్మించడానికే ఈ కుట్రలు. నేరాలు వాళ్లే చేస్తారు... వాటిని ప్రభుత్వంపై మోపుతున్నారు... ఆ తర్వాత అలజడి సృష్టిస్తున్నారు. ఇదేమన్నా కొత్తా... వివేకా హత్య విషయంలో ఏమైంది..? అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తే ఎవ్వర్నీ ఊపేక్షించం. గతంలో ఓ బార్ లో నకిలీ మద్యంతో మనుషుల ప్రాణాలు తీసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి గెలిపించారు.. కానీ మేం ఆరోపణలు రాగానే పార్టీ నుంచి సస్పెండ్ చేశాం. కరడు గట్టిన నేరస్తులు నేరాలు-ఘోరాలు చేసినా ధైర్యంగా అబద్దాలు చెప్పగలరు. వీక్ స్పాట్స్, వీక్ పర్సన్స్ ను ఎంచుకుని కుట్రలు పన్నుతున్నారు... అందుకే జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నా. గతంలో ఎవ్వరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నించారా..? నాటి పాలకులు ప్రశ్నించే అవకాశమిచ్చారా..? కానీ మేం ప్రశ్నలను ఆహ్వానిస్తాం... ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకుంటాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

## సిట్ దర్యాప్తుతో మరిన్ని వాస్తవాలు

"నకిలీ మద్యం కట్టడికి టెక్నాలజీ వినియోగించుకుంటున్నాం... అందుకే యాప్ తెచ్చాం. బార్ కోడ్ స్కాన్ చేస్తే ఆ మద్యం బాటిల్‌కు సంబంధించిన అన్ని వివరాలు వస్తాయి. రిటైల్ షాపుల్లో కూడా స్కాన్ చేసిన తర్వాతే మద్యం అమ్మాలనే విధానాన్ని తెస్తున్నాం. వినియోగదారులు కూడా మద్యం బాటిళ్ల వివరాలను యాప్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. మద్యం తయారీ తేదీ, టైమ్, బ్యాచ్ నెంబరు ఇలా అన్ని వివరాలు ఉంటాయి. ట్రెసబులిటీ, సర్టిఫికేషన్ కూడా ఉంటుంది. ఓ షాపునకు సరఫరా చేసిన మద్యం... వేరే షాపులో అమ్మడానికి కూడా వీల్లేదు. బెల్ట్ షాపులనేవి లేకుండా ఉండేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. ఈ యాప్ రేపట్నుంచే వినియోగదారులకు అందుబాటులోకి వస్తుంది. నకిలీ మద్యం కేసుపై దర్యాప్తు వేగవంతం చేసేందుకు, మరింత లోతుగా విచారణ జరిపేందుకు సిట్‌తో దర్యాప్తు చేయిస్తున్నాం. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఐపీఎస్ అధికారులు కె చక్రవర్తి, టి శ్రీనివాసరావు, మల్లికా గార్గ్ సిట్ దర్యాప్తు బృందంలో ఉంటారు. సిట్ దర్యాప్తుతో వాస్తవాలు వెలుగులోకి వస్తాయి."అని ముఖ్యమంత్రి అన్నారు.

## విశాఖ పెట్టుబడుల సదస్సుకు ప్రధానిని ఆహ్వానిస్తాం

"14వ తేదీన చారిత్రక ఒప్పందం కుదుర్చుకోబోతున్నాం...నా రాజకీయ జీవితంలో ఇది అపూర్వ ఘట్టం. గూగుల్‌తో ఒప్పందం కుదుర్చుకుంటున్నాం. రాష్ట్రం విధ్వంసానికి గురైంది... ఇప్పుడు బ్రాండ్ ను తిరిగి పునర్ నిర్మించాం. గూగుల్ సంస్థ పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకురాబోతోంది. దేశంలో అతి పెద్ద డేటా హబ్‌గా విశాఖ మారబోతోంది. ఓవైపు డేటా సెంటర్... మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ రూపొందిస్తున్నాం. ఎప్పుడైనా ఈ స్థాయిలో పెట్టబడులు వస్తాయని ఊహించామా..? పరిశ్రమలకు కొందరు అడ్డుపడుతున్నారు... ఇది మంచిది కాదు. పెట్టుబడులు రాకుండా చేయడం... బెదిరించడం అనేది కొందరికి ఫ్యాషన్‌గా మారింది. నవంబరులో జరిగే పెట్టుబడుల సదస్సుకు ప్రధాని మోదీని ఆహ్వానిస్తాం." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.




# ఆర్థిక రాజధానిగా విశాఖ

## లోకేశ్ గ్రాండ్ విజన్

- పదేళ్లలో విశాఖ.. హైదరాబాద్‌ను మించేది!
- భారతపు అతిపెద్ద ఎఫ్‌డీఐ - విశాఖకు గౌరవం
- ఏఐ డేటా సెంటర్‌తో టెక్ రివల్యూషన్
- 5 లక్షల ఐటీ ఉద్యోగాలు.. యువతకు శుభవార్త
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో స్టీల్ ప్లాంట్ సేఫ్..
- ప్రజల మెజారిటీ + పెట్టుబడిదారుల విశ్వాసం = విజయం
- ఇతర దేశాలతో పోటీ.. ఏపీ గ్లోబల్ రంగంలోకి
- విశాఖ ప్రజల స్ఫూర్తికి లోకేశ్ సెల్యూట్
- డేటా సెంటర్ శంకుస్థాపనలో మంత్రి లోకేష్





**విశాఖపట్నం, అక్టోబర్ 12(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, విశాఖపట్నాన్ని రాష్ట్ర ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం బలమైన చర్యలు చేపట్టిందని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. విశాఖలో మొదటి ఎయ్‌ఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రిషికొండలో జరిగిన సమావేశంలో ప్రసంగించారు. ఆయన చెప్పిన ప్రకారం, గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌ను 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని ప్రభుత్వ లక్ష్యాన్ని వెల్లడించారు. 1990ల్లో హైదరాబాద్ అభివృద్ధి పథంలోకి వచ్చేటప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్మించిన సైబర్ టవర్స్, ఐటీ రంగానికి బలమైన బాట వేసినట్టే, ఇప్పుడు విశాఖ అభివృద్ధికీ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని లోకేశ్ తెలిపారు. "హైదరాబాద్‌కు అభివృద్ధి రావడానికి ముప్పై ఏళ్లు పట్టింది, కానీ విశాఖకు పదేళ్లు చాలిస్తాయి. ఇది మా కమిట్‌మెంట్," అని ఆయన స్పష్టం చేశారు.
విశాఖ అభివృద్ధి ప్రయాణం 2017లోనే మొదలైందని, అప్పట్లో సిఫీ చైర్మన్ రాజు వేగేశ్నను అమెరికాలో కలిసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ సంప్రదింపుల ఫలితంగా ఈ రోజు ఇక్కడ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు.
గత 17 నెలల్లో రాష్ట్రానికి వచ్చిన 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్లో 50 శాతం గ్రేటర్ విశాఖపట్నం ప్రాంతానికే వచ్చాయని మంత్రి వెల్లడించారు. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) కూడా విశాఖపట్నానికే వచ్చిందని, దీనివల్ల రాష్ట్రం మొత్తానికి మరియు దేశానికి పెద్ద ఎత్తున ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల సృష్టించాలన్నదే లక్ష్యమని, వాటిలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు విశాఖలోనే కల్పించనున్నట్లు వెల్లడించారు.
విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసి రక్షించగలిగిందని, రూ.14 వేల కోట్ల ఆర్థిక సహాయంతో ప్లాంట్ మళ్లీ పూర్తి సామర్థ్యంతో పనిచేస్తోందన్నారు. "మూడు ఫర్నేస్‌లు ఇప్పుడు నడుస్తున్నాయి. నష్టాల్లో ఉన్న ప్లాంట్‌ను లాభదాయకంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని అన్నారు. అంతేకాదు, టీసీఎస్ వంటి సంస్థలకు భూమిని కనీస ధరకు కేటాయించడం వల్లే ఇప్పుడు గూగుల్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వచ్చాయని అన్నారు.
"విశాఖ ప్రజలు ఎప్పుడూ టీడీపీకి అండగా ఉన్నారు. 2019లో మేము రాష్ట్రంలో ఓడిపోయినా, విశాఖ ప్రజలు మాత్రం మాతోనే ఉన్నారు. హుద్‌హుద్ తుపానుతో తీవ్రంగా నష్టపోయిన సమయంలో కూడా విశాఖ ప్రజలు ధైర్యంగా ముందుకెళ్లారు," అని లోకేశ్ గుర్తుచేశారు. ప్రధాని మోదీ కూడా అప్పటి నష్టాన్ని స్వయంగా చూసిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యం వల్లే ఇప్పుడు ఆర్థిక సంస్కరణల్లో ఏపీకి కీలక స్థానం లభిస్తోందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిఫీ చైర్మన్ రాజు వేగేశ్న, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఐటీ శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. విశాఖ అభివృద్ధి యాత్రలో ఇది మొదటి అడుగుగా ఉంటే, భవిష్యత్‌లో ఇంకా పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ఖాయమని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# విశాఖ ఆర్థిక రీజియన్ బలోపేతం

## - 5 లక్షల ఐటీ ఉద్యోగాల హామీ: మంత్రి లోకేష్

- భారీ పెట్టుబడులు.. 10 లక్షల కోట్లు ఒప్పందాలు
- టీసీఎస్, గూగుల్ తదితర సంస్థలతో టెక్ విప్లవం
- ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ లక్ష్యానికి విశాఖ ట్రిలియన్
- సీఐఐ సదస్సు: భారీ ఆర్థిక ప్రకటనలు రాబోతున్నాయి
- వైసీపీకి 16 నెలల్లో భారీ మెడలు.. పరిశ్రమల పుంజు
- ప్రజలు ఇచ్చిన మెజారిటీ, అభివృద్ధికి స్పష్టమైన మెసేజ్
- మీడియా సమావేశంలో మంత్రి లోకేష్




**విశాఖపట్నం, అక్టోబర్ 12(ఎల్లో సింగం):** విశాఖపట్నానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో, విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాలు, సమగ్ర ఎకోసిస్టమ్ ఏర్పాట్లపై ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి చెప్పారు, "విశాఖలో సీఫీ ఆధ్వర్యంలో డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేసాం. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత విశాఖలో పెట్టుబడులు, అభివృద్ధి వేగవంతమవుతున్నాయి. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలతో ఇప్పటికే కమిట్‌మెంట్ ఏర్పడింది. ఏఎన్‌ఎస్‌ఆర్ సత్వా, యాక్సెంచర్, గూగుల్, ఆర్సెల్లర్ మిట్టల్ వంటి సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టనున్నాయి. సుమారు 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. వాటిలో 50 శాతం గ్రేటర్ విశాఖ ఎకనామిక్ రీజియన్‌కు వస్తున్నాయి. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పట్ల చూపిస్తున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం" అన్నారు.
నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు కావలసిన ఏర్పాట్లపై సైతం మాట్లాడారు. "ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ కావాలంటే, గ్రేటర్ విశాఖ రీజియన్ కనీసం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మారాలి. మేము ప్యాలెస్‌లు కట్టించుకోవడం కాదు, ప్రజలకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించేలా పెట్టుబడులు తెచ్చి వాటిని గ్రౌండ్ చేయడమే లక్ష్యం" అన్నారు.
వైసీపీ ఐదేళ్లలో తెచ్చుకోలేని పరిశ్రమలను 16 నెలల్లోనే తెచ్చినట్టు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. "టీసీఎస్ సంస్థ ప్రారంభం నవంబర్‌లో, కాగ్నిజెంట్ సీఈవో కూడా అక్కడికి వస్తున్నారు. డిసెంబర్‌లో వారి డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం కానుంది. గూగుల్ విషయంపై రేపు ఢల్లీలో భారీ ప్రకటన ఉంటుంది. కొంతమంది 99 పైసలకే భూమి కేటాయించినందుకు విమర్శిస్తుంటే, అది తప్పా అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. మేము ప్రతి సంస్థను గ్రౌండ్ చేస్తాం" అన్నారు.
విశాఖలో రాబోయే ఐదేళ్లలో ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు సృష్టించడానికి సమగ్ర ప్రణాళికపై పనిచేస్తున్నామని కూడా మంత్రి స్పష్టం చేశారు. "ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో ప్రజలు 94 శాతం సీట్లతో మమ్మల్ని గెలిపించారు. ఆ బాధ్యతను నిలబెట్టుకోవాల్సి ఉంది. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. వైసీపీ అరాచకాలను ప్రజల ముందు బయటపెట్టుతాం. నకిలీ మద్యం వ్యవహారం కూడా చాలా పెద్ద తతంగం. ప్రజాకోర్టులో వారిని దోషిగా నిలబెడతాం" అని హామీ ఇచ్చారు.

# మంత్రికి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

విశాఖను ఐటీ హబ్ గా తీర్చిదిద్దడంతో పాటు ఉత్తరాంధ్ర యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడంలో మానవవనరుల, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి రాష్ట్రానికి వరమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. విశాఖలో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ శంఖుస్థాపన సహా విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి లోకేశ్ కు విశాఖ విమానాశ్రయంలో ఎమ్మెల్యే ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పనిచేయడం అదృష్టం గా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం యువతకు ఉపాధి, రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా లోకేష్ అడుగులు వేస్తున్నారని కొనియాడారు. లోకేష్ చేపడుతున్న కార్యక్రమాల ద్వారా రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేసారు. ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి అయితే విశాఖ నగరం



అంతర్జాతీయంగా ఒక కీలకమైన డిజిటల్ గేట్‌వేగా మారుతుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు.



# స్వచ్ఛ వారియర్ నాగరాజుకు ఘన సత్కారం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

స్వచ్ఛాంధ్ర విజయవంత మవటానికి పారిశుధ్య కార్మికుల భాగస్వామ్యమే ప్రధానమని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు ఆదివారం స్థానిక కారుణ్య కార్యాలయంలో ఇటీవల స్వచ్ఛాంధ్ర అవార్డుల జిల్లా స్థాయిలో మంత్రుల చేతుల మీదుగా స్వచ్ఛత వారియర్ అవార్డ్ అందుకున్న బొబ్బిలి పురపాలక సంఘానికి చెందిన బంగారి నాగరాజు ను కారుణ్య సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా నాగరాజు కు పట్టు కండువాతో సత్కరించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికు లు వారి జీవితాలను పణంగా పెట్టి ప్రతిరోజు విధులు నిర్వహిస్తున్నారన్నా రు. పట్టణ పుర ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి ప్రధాన కారకులు పారిశుధ్య కార్మికులే నని అన్నారు. వారిని



గౌరవించుకోవాల్సిన భాద్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కారుణ్య ప్రతినిధులు ఏ చిన్నారావు, జి సిహెచ్ జి శర్మ, సోమేశ్వరరావు,కె రామకృష్ణ,కృష్ణ మోహన్,యుగంధర్ హుదా ముస్లిం వెల్ఫేర్ సంఘం అధ్య క్షులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు...

# మంత్రి లోకేష్ ను కలిసిన కిమిడి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఆదివారం విశాఖపట్నంలో విజయ నగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, డీసీసీ బీ చైర్మన్ కిమిడి నాగార్జున మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కురువ కమిటీ హాల్ నిర్మాణం కొరకు స్థలం పరిశీలన

హెూ ళగుంద ఎల్లో సింగం న్యూస్

మండల కేంద్రమైన హెళగుంద లోని కురువ కులానికి సంబంధించిన స్థలం లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు స్థల పరిశీలన, ఎల్లర్తి, ఆదోని రోడ్ లో కనకదాస సర్కిల్ విగ్రహ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మన్వి దేవేంద్రప్ప కురువ సంఘం నాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా ఆదివారం మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ హెళగుంద మండల కేంద్రం నందు కురువల ఆరాధ్య దైవం కనక దాస విగ్రహం ప్రధాన కూడలి నందు ఆవిష్కరణ మరియు కురువలకు కమ్యూనిటీ హాల్ కొరకు నిధులు మంజూరు చెయిస్తానని తెలుపడం జరిగిందన్నారు కురువ కులస్తులంతా ఐక్యతతో ఉండాలని సూచించారుఈ కార్యక్రమం లోబీరప్ప పూజారి



చిన్నహ్యాట కే ఆంజనేయ ఎల్లర్తి దర్గాన్నా వందవాగిలి సర్పంచ్ శేసన్న, గజ్జహల్లి టీడీపీ సీనియర్ నాయకుడు బాజ్జన్న, వందవాగిలి వెంకోబ గర్జప్ప కురువ సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆలూరు ఎమ్మెల్యే హెూళగుందకి రాక

హెళగుంద ఎల్లో సింగం న్యూస్



మండల కేంద్రమైన హెళగుంద మండల కేంద్రనికి ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి నేడు వస్తున్నారని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ల అన్నారు ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ హెళగుంద ఎంపీడీవో కార్యాలయం పక్కన జడ్పీ నిధులు సుమారుగా 19 లక్షలతో మంచి నీటి సంపూ కు భూమి పూజ చేయడానికి ముఖ్య అతిధిగా ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరూపాక్షి వస్తున్నారన్నారు కావున, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, ఎంపీపీ వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీఆర్ అభిమానులు పాల్గొన్నాలని వారు కోరారు

# కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కి సన్మానం

**-సంస్థ లాభాల్లో 5,500 ఇప్పించిన కృషిచేసిన ఐఎన్టియుసి**

**- హర్షం వ్యక్తం చేసిన కాంట్రాక్ట్ కార్మికులు , కుటుంబ సభ్యులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి కిష్టారం ఓసి లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సింగరేణిలో ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రజా పాలన లో గుర్తించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మెన్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సింగరేణి చరిత్ర లో ఎప్పుడూ లేని విధంగా మొట్ట మొదటి సారి కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ కార్మికులకు లాభాల వాటా నుండి 5,000 రూపాయల తో మొదలుకొని ఈ సంవత్సరం 5,500 బోనస్ ఇప్పించినదుకు కృషి చేసిన ఐఎన్టీయూసీ అధినాయకత్వానికి , రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క , పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమాయి దయానంద్ లకు కృతజ్ఞతలు తెలిపిన కాంట్రాక్టు ఉద్యోగులు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు యూనియన్ అండగా ఉంటుందని తెలియజేస్తూ ఐఎన్టియుసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసి పిట్ సెక్రెటరీ బాలాజీ , గద్దె మురళి కృష్ణ , అవునురి రాజేశ్వరరావు , అఫ్రోజ్ , గుడిపల్లి శ్రీనివాస్ , నజీర్ , రంగినేని శ్రీనాథ్ , కిష్టారం ఓసి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు బాజీ , సాహెబ్ , వేణు , రమేష్ , వెంకటనారాయణ , వినోద్ , మణికంఠ , శ్రీనివాస్ , ధనలక్ష్మి , వెంకటరమణ , నాగేశ్వరావు , నాగరాజు , లక్ష్మణ్ , వెంకటేశ్వర్లు , రాజు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# దేవరగట్టులో ప్రత్యేక పూజలు

హెూళగుంద ఎల్లో సింగం న్యూస్



రాష్ట్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ మాల మల్లేశ్వర స్వామి ఆదివారం సందర్భంగా దేవరగట్టు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవరగట్టు ఆలయ ప్రాణంగా భక్తులతో కిటకిట లాడింది శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజలు మహా మంగళ హారతిలో అర్చకులు పంప స్వామి మహేష్ స్వామి నిర్వహించారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ గిరిపై ఎక్కారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరపున అన్నదాన్నం ఏర్పాటు చేశారు

# త్వరలో బిసీల కోసం రక్షణ చట్టం

**-బీసీలకు ఆర్థిక, సామజిక న్యాయం కూటమితోనే సాధ్యం**
**-శెట్టి బలిజలకు అండగా ఉంటా**
**-కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**
**-మహిళలకు అండ, రక్షణ కవచంలా కూటమి ప్రభుత్వం**
**-మంత్రి సవిత**
**-బీసీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత - మంత్రి నిమ్మల**
**-శెట్టిబలిజల విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేసిన మంత్రులు**






రాజమహేంద్రవరం, ఎల్లో సింగం

సమాజంలో సగభాగమైన బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఉన్నతస్థానాలకు తీసుకెళ్ళిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కు తుందని కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం సాయంత్రం రాజమహేంద్రవరంలో శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన శెట్టిబలిజ విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సుభాష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసులు ముఖ్య అతిథిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ ఎన్టీరామారావు పార్టీ పెట్టినప్పటి నుంచి బీసీలకు అండగా ఉన్నది తెలుగుదేశం ఒక్కటేనని స్పష్టంచేశారు. గత వైసీపీ పాలనలో బీసీ వర్గాల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ఆయన ధ్వజమెత్తారు. జగన్ హయాంలో వందల మంది బీసీలను పొట్టన బెట్టుకున్నారని, అనేక మందిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపారన్నారు. గతంలో తెలుగుదేశం ఇచ్చిన అనేక సంక్షేమ కార్యక్రమాలు 30 కి పైగా పథకాలను రద్దుచేసి బీసీలను ఆర్థికంగా ఎదగకుండా జగన్ అణగదొక్కారని విమర్శించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను సైతం తగ్గించి వేలమంది బీసీలకు రాజకీయ అవకాశాలు లేకుండా చేశారని ఆరోపించారు. బీసీల ప్రగతిని అడ్డుకోవడమే వైసీపీ ఏకైక లక్ష్యమన్నారు. బీసీల జోలికొచ్చే ధైర్యం కూడా ఎవరూ చేయటానికి వీల్లేకుండా బీసీ రక్షణ చట్టం తెస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు గౌరవప్రదమైన జీవనం రాష్ట్రంలో అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నట్లు మంత్రి సుభాష్ తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ ఇటీవలే చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్‌లో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేశారన్నారు. ఆదరణ వంటి పథకాల అమలుకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఇదే సమయంలో బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చర్యలు చేపట్టారన్నారు. కులపరంగా, వ్యక్తిగతంగా దూషించినప్పుడు చర్యలు తీసుకునేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. ఏపీలో అమలు చేయబోయే బీసీ రక్షణ చట్టం దేశంలోనే తొలిసారని మంత్రి వెల్లడించారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వెనుకబడిన తరగతుల విద్యకు కూటమి అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు.

ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ పొందిన బీసీ అభ్యర్థులు 250 మంది వరకూ టీచర్లుగా నియమితులయ్యారన్నారు. అనంతరం పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన శెట్టిబలిజ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతుల కింద 10 వేలు, 5 వేలు, 3,500 చొప్పున మంత్రుల చేతుల మంత్రుల మీదుగా ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. మంత్రి సుభాష్ సిఎస్ఆర్ నిధుల కింద రూ.10 లక్షలు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు సమకూర్చిన మూడు లక్షలు వెరసి మొత్తం రూ.13 లక్షల రూపాయలు 297 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంత కుమారి, పలువురు బీసీ సంఘం నాయకులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తన ప్రాణం ఉన్నంత వరకు శెట్టిబలిజ కులస్తులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వని సుభాష్ పునరుద్ఘాటించారు. తన అభివృద్ధికి బాటలు వేసిన శెట్టిబలిజల రుణం తీర్చుకొని వారికి అండగా నిలుస్తారని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

# 124 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**-ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకూ కార్పొరేట్ వైద్యం**
**-మెరుగైన వైద్యం కోసమే సంస్కరణలు**
**-పీపీపీ విధానంపై జగన్ అసత్య ప్రచారాలు**
**-ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి, ఎల్లో సింగం

ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు మరింత మెరుగైన కార్పొరేట్ వైద్యం అందుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి ఆదివారం 124 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. అనారోగ్యానికి గురైతే అది కుటుంబ ఆర్థిక స్థితిపై భారం పడుతుందన్నారు. పేదలకు అటువంటి ఆర్థిక పరమైన, ఇతర ఇబ్బందులు తొలగించేందుకే వైద్య, ఆరోగ్య శాఖలో సీఎం చంద్రబాబు అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు వివరించారు. రూ.69 లక్షల విలువైన చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

అందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు తీసుకొచ్చిన సంస్కరణలపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు.

ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే కూటమిపై అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలోని వైద్య కళాశాలలను వేగంగా పూర్తి చేసేందుకు పీపీపీ విధానాన్ని తీసుకొచ్చారని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

వైద్య కళాశాలలు త్వరితగతిన పూర్తయితే మరింత ఎక్కువ మంది ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఉపయుక్తంగా ఉంటుందని



తెలిపారు. ప్రభుత్వ చర్యలపై విష ప్రచారం చేయడమే కాకుండా., పీపీపీ విధానంలో వైద్య కళాశాలలను నిర్మాణం చేసేందుకు ముందుకు వచ్చే సంస్థలను కూడా జగన్ రెడ్డి బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన విధంగానే ఇప్పుడు కూడా రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు.

# గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరన

విజయవాడ, ఎల్లో సింగం

ఈనెల 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు విజయవాడలో సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ %-% 2025 జరగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ మోటారు వాహనాల షోరూముల యజమానులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. షాపింగ్ ఫెస్టివల్ కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. జీఎస్టీ సంస్కరణల ఫలాలు ఇటు వినియోగదారులకు అటు వ్యాపార, వాణిజ్య సంస్థలకు అందేలా ప్రత్యేక ప్రచారంతో అవగాహన కార్యక్రమాలతో పాటు వివిధ వినూత్న కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ లో స్టాళ్లు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మోటార్ వాహనాలకు సంబంధించి తగ్గిన జీఎస్టీ వివరాలను స్టాళ్లలో ప్రదర్శించడంతోపాటు బ్రాండ్ ప్రమోటింగ్ చేసుకోవచ్చన్నారు.సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అలీ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ.. కార్లు, బైకులు, ఆటోలు తదితర వాహనాల షోరూంల యజమానులు, ప్రతినిధులతో కలిసి గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమష్టి భాగస్వామ్యంతో ఫెస్ట్ ను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.



# భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**-ప్రతిభ పాటవాలే భూమికగా డీఎస్సీ నియామకాలు....**
**-రాష్ట్రంలో విద్యా సంస్కరణలకు ఆద్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబు.....**
**-మెగా డీఎస్సీతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం....**
**-కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....**





మెగా డీఎస్సీ నిర్వహణతో ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో మెగా డీఎస్సీలో ప్రతిభ చూపి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన కొత్తపేట నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులకు అయన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించిన 150 రోజుల్లోనే మొత్తం ప్రక్రియను అంత పూర్తి చేసి నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కాకముందు రాష్ట్రంలో టీచర్ల బదిలీలు మొదలైన అంశాలన్నీ రాజకీయ నాయకులు చేతుల్లోనే ఉండేవని అన్నారు.
రాష్ట్రంలో విద్యాసంస్కరణలను అమలు చేస్తూ 10 వరకు డీఎస్సీలు నిర్వహించి 2లక్షల మంది ఉపాధ్యాయులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. టీచర్ల బదిలీలు మొదలైన అంశాలన్నీ ప్రతిభ ఆధారంగా కౌన్సిలింగ్ ద్వారా చేపట్టిన ఘనత సైతం ఆయనదేనన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకంగా చేసిన మెగా డీఎస్సీలో ప్రతిభ పాటవాలే భూమికగా ఉపాధ్యాయులను నియమించడం ద్వారా నిరుద్యోగులకు ఎంతగానో మేలు జరిగిందన్నారు.
డీ ఎడ్, బీఎడ్ చదువుకున్న యువత ఆశలను కూటమి ప్రభుత్వాన్ని నిజం చేసింది అన్నారు. మరో డీఎస్సీకి వచ్చే సంవత్సరం మార్చిలో నోటిఫికేషన్ ఇస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలపడం నిరుద్యోగులకు ఆనందాన్ని కలిగిస్తుందన్నారు.
యువతకు టీచరు ఉద్యోగాలు కల్పించడంతోపాటు, విద్యాభివృద్ధి ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కూటమి ప్రభుత్వం నమ్ముతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయుల భర్తీతోపాటు కార్పొరేట్ పాఠశాలలకు తగినట్లుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న ఘనత మంత్రి నారా లోకేష్ కు దక్కుతుందన్నారు.
ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగిందని ఆయన అన్నారు. పిల్లలందరూ కార్పోరేట్ స్కూళ్ల వైపు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకునేలా అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు.
ఇందుకోసం ప్రతిభ కలిగిన టీచర్లను నియమించడం కోసం మెగా డిఎస్సీ నిర్వహణ, కౌన్సెలింగ్ ద్వారా వారు కోరుకున్నచోట వారికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చేలాగా కూటమి ప్రభుత్వం పని చేసిందన్నారు.
మెగాడిఎస్సిలో ప్రతిభ చూపి ఉద్యోగాలు సాధించిన వారికి నేడు సత్కారం నిర్వహించామన్నారు.
వారు సైతం కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ నిర్వహణ పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. వారు భావితరాల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేస్తారని ఆయన తన ఆకాంక్ష వ్యక్తం చేశారు.
వారికి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి సత్తిబాబు గౌడ్, కొప్పిశెట్టి ప్రసాద్, గనిశెట్టి వీరేష్, కుసంపూడి రామకృష్ణ రాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు టిడ్కో గృహాల్లో నివాసముండాల్సిందే : ప్రత్తిపాటి

**- ఇళ్లు పొంది నివాసం లేకుంటే.. అవి వారికి అవసరం లేదనే భావిస్తాం.**
**- అర్హులైన ఇతరులకు కేటాయించి, వారి సొంతింటికల నిజం చేస్తాం.**
**- గృహాల వద్ద అసాంఘిక కార్య కలాపాలు జరక్కుండా పోలీస్ సిబ్బంది గస్తీ పెంచాలి.**
**- టిడ్కో గృహాల వద్ద సీఎస్సార్ నిధులతో ఏర్పాటుచేసిన తాగునీటి ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ కృష్ణదేవరాయలు.**




టిడ్కో గృహ సముదాయాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగడానికి వీల్లేదని, నివాసం ఉండేవారికి అవసరమైన అన్ని మౌలికవసతులు కల్పించామని, ఇళ్లు పొందిన వారు గృహాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. 5,520 ఇళ్లల్లో నివాసముండే వారికి త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాల.. సచివాలయ భవనాలు, కమర్షియల్ కాంప్లెక్స్ కూడా అందుబాటులోకి రానున్నట్టు ఆయన చెప్పారు. సీఎస్సార్ నిధుల కింద ఓ.ఎన్.జీ.సీ సంస్థ సహకారంతో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అసిస్ట్ ఎన్టీఆర్ నగర్లో (టిడ్కో గృహాల వద్ద) ఏర్పాటు చేసిన ఉచిత తాగునీటి ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు సంయుక్తంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడారు .ఇళ్లు పొందిన వారు విధిగా 6 నెలలైనా నివాసముండాలి.. లేకుంటే ఇతరులకు కేటాయిస్తాం టిడ్కో గృహాల్లో ఉండేవారు క్రమశిక్షణతో ఉండాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, తమ చుట్టుపక్కల అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. గృహాలు పొంది నివాసం ఉండనప్పుడు వారికి కేటాయించిన ఇళ్లను, అర్హులైన ఇతరులకు కేటాయిస్తామని, ఈ సమస్యపై ఇప్పటికే అసెంబ్లీలో మాట్లాడి, మంత్రి నారాయణతో కూడా చర్చించానని ప్రత్తిపాటి చెప్పారు. గతంలో నివాసముండాలని చెప్పినప్పుడు కొన్నిరోజులు నివాసముండి వదిలేస్తున్నారన్నారు. అలా కాకుండా విధిగా 6 నెలలు నివాసమున్నట్టు అధికారులు గుర్తిస్తేనే లబ్ధిదారులు తమ ఇళ్లల్లో ఉంటున్నట్టు నిర్ధరిస్తామన్నారు. టిడ్కో గృహాల్లో నివాసముండే వారు.. ప్రశాంతంగా సంతోషంగా ఉండేలా అన్నిచర్యలు తీసుకుంటున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. నివాసాల వద్ద పోలీసుల గస్తీ కూడా ఏర్పాటు చేశామని ఎవరూ భయపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. టిడ్కో గృహ సముదాయం నుంచి యూటీ వరకు త్వరలో ఆర్ %౦% బీ రోడ్డు కూడా వేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, తెలుగుయువత అధ్యక్షులు గట్టినేని విజయ్ సాయి, అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్లు కృష్ణ హరీష్, M. విష్ణుప్రియ, స్థానిక నాయకులు, అసిస్ట్ మరియు మేలుకొలుపు సిబ్బంది పాల్గొన్నారు. సురక్షితమైన తాగునీటిని అందించడానికి అసిస్ట్ మరియు ONGC చేపట్టిన ఈ చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

## రాష్ట్ర ప్రభుత్వం కు ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘం విజ్ఞప్తి



విజయవాడ, ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టి నాగశయనం ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్క్లబ్ నందు ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషిచేసిన దేవాంగ సామాజిక వర్గానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులను గుర్తించి దేవాంగ కార్పొరేషన్ ను వీలైనంత త్వరగా ప్రకటించాలని రాష్ట్రప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. చేనేతలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, ఆ హామీలను త్వరగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా చేనేత పెన్షన్లు మంజూరు చేయాలని తెలిపారు. అనంతరం దేవాంగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేతలలో ప్రధాన వర్గం ఐన దేవాంగ సమాజానికి కార్పొరేషన్ ప్రకటించి న్యాయం చేయాలని, విమర్శిస్తున్న వారి నోర్లు మూయించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీ వర్గాలు అండగా ఉన్నాయని, అందులో దేవాంగ సమాజం కీలకమైనదని ఆయన అన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ఉద్యోగుల పక్షాన ఉంటుంది

**- 20 ఏళ్ల పంచాయతీ కార్యదర్శుల నిరీక్షణకు తెర దించింది**

**- ఇది గ్రామాభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వం**

**- ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- ఎమ్మెల్యే సునీత సమక్షంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం**





అనంతపురం, :ఎల్లో సింగం

20 ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తాజాగా క్యాబినెట్ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ రాప్తాడు నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అక్కడ ఎమ్మెల్యే సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంపై పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. 20 ఏళ్లుగా తాము పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నామని.. తమకు ఇప్పటికైనా న్యాయం జరగబోతోందని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాభివృద్ధి కోసం పని చేస్తోందని అన్నారు. తాజాగా క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసి 13వేల 351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర గ్రామ పంచాయతీలుగా మార్చే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గతంలో పంచాయతీలను 7వేల 244 క్లస్టర్లుగా గుర్తించారని.. ఇకనుంచి ప్రతి పంచాయతీ స్వతంత్ర పంచాయతీగా కొనసాగనుందన్నారు. ఇప్పటికే పంచాయతీల పునర్విభజన కోసం నియమించిన కమిటీ 13వేల 351 పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా విభజించిందని.. రూర్బన్, గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 పంచాయతీలుగా గుర్తిస్తారన్నారు. అధిక జనాభా, ఆదాయం కలిగిన 359 గ్రామ పంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా గుర్తించి, వాటికి అధికారులుగా గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించి నియమిస్తారన్నారు. ఇకనుంచి పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులు(పీడీఓ) గా పిలవనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక సంస్కరణలు చేస్తోందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఒక్కరు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఉద్యోగుల పక్షాన ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందన్నారు. అదే సమయంలో ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ముఖ్యంగా పారిశుధ్యం, వీధిలైట్లు వంటి వాటి మీద ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో గ్రామాల్లో మరింత అభివృద్ధి చూస్తారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

**143 మంది రోగులకు పరీక్షలు - కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో, యురాలజీ , నెప్రో తదితర విభాగాల్లో సేవలు.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. కార్డియాలజీ %ఁ% న్యూరాలజీ- నిఖిల్ హాస్పిటల్ ,హైదరాబాద్ మరియు యురాలజి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ %ఁ% నెప్రాలజీ -డెక్కన్ హాస్పిటల్ నిపుణ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు.సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 143 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

**విభాగాల వారీగా రోగుల సంఖ్య**

కార్డియాలజీ :51, 2%ణ% ఎకో: 17, గ్యాస్ట్రో ఎంట్రాలజీ :23,
న్యూరాలజీ:48, యూరాలజీ : 17, నెప్రో: 04
మొత్తం I - 143 మంది

ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు.అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలోఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియాలజిస్ట్ కాళేశ్వర రావు, హెల్త్ ఆఫీసర్ డా. లలిత,డిప్యూటీ పర్సనల్ మేనేజర్ శ్రీ పి.బి. అవినాష్ , మెయిన్ హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## "జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల భవిష్యత్ ఆర్థిక ధోరణులు"



గుంటూరు,ఎల్లో సింగం

సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల భవిష్యత్ ఆర్థిక ధోరణులు" అంశంపై ఆర్థిక నిపుణులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, వ్యాపారవేత్తలతో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో సెమినార్ జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో జిఎస్టీ, జిఎంసీ అధికారులు పాల్గొంటారని, నగరంలోని చార్టర్డ్ అకౌంటెంట్లు, వ్యాపారవేత్తలు పాల్గొని చర్చలో పాల్గొని, తమ సూచనలు, అభిప్రాయాలు తెలియచేయాలని కోరారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అభయ హస్త గోవిందా సేవ మండలి




తిరుపతి (ఎల్లో సింగం)

తిరుపతి మరియు అలిపిరి ప్రాంతాలలో నిత్య నాదన కార్యక్రమానికి అవస రమైన అనుమతులకు కృషిచేసి వాటికి అమలు లో ప్రముఖ పాత్రను వహించినందుకు గాను తుడా చైర్మన్ టి టి డి ఎక్స్ ఆఫిషియో మెంబెర్ డాలర్స్ దివాకర్ రెడ్డి అభయ హస్త గోవింద సేవ మండలి ప్రత్యేక హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా గోవిందా మండలి సభ్యులు తుడా చైర్మన్ టిటిడి పాలక మండలి సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు

## రోడ్డు భద్రతపై అవగాహన



సీతంపేట అక్టోబర్ 12(ఎల్లోసింగం)

స్థానిక ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో యువతకు వాహనదారులకు సీతంపేటఎస్సై వై అమ్మన్నరావు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూరోడ్డు భద్రత గురించి తెలుసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.మితిమీరి వేగం వెళ్లరాదని చెప్పారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించారు.మహిళభద్రతగురించివివరించారు.కార్యక్రమంలో ఎఎస్ఐ సంజీవ్ పోలీస్ తదితరులు ఉన్నారు.

# విజయవాడలో గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్..

**- ఈ నెల 13 నుంచి వారం రోజుల పాటు నిర్వహణ**
**- ఇటు వినియోగదారులకు, అటు వ్యాపారులకు డబుల్ ప్రయోజనాలు**
**- జీఎస్టీ సంస్కరణలతో జిల్లా ప్రజలకు రూ. 250 కోట్లు రూ. 300 కోట్లు ఆదా**
**-ప్రతి కుటుంబానికీ నెలకు దాదాపు రూ. 6 వేలు నుంచి రూ. 12 వేలు ఆదా**
**- సమష్టి భాగస్వామ్యంతో షాపింగ్ ఉత్సవాన్ని విజయవంతం చేద్దాం**
**- సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్**
**- సూపర్ ఫెస్టివల్‌పై జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ, ఎల్లో సింగం

సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌తో ఇటు వినియోగదారులకు అటు వ్యాపారులకు సూపర్ ప్రయోజనాలు కలుగుతాయని.. ప్రతి కుటుంబానికీ, ప్రతి వ్యాపారానికీ ఎంతో మేలు జరుగుతుందని.. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు జరుగుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించే క్రమంలో ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని పున్నమిఘాట్ %-% బెరం పార్కులో జరిగే గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌పై కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో కలిసి ఆదివారం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వాణిజ్యం, వినోదానికి వేదికగా నిలిచే షాపింగ్ ఫెస్టివల్‌లో వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, హస్తకళాకారులు.. ఇలా వివిధ వర్గాలవారు తమ స్టాళ్లను ఏర్పాటుచేసుకొని బ్రాండ్ ప్రమోటింగ్ చేసుకోవచ్చున్నారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు జీఎస్టీ ప్రయోజనాలు కల్పించడంతో పాటు దీపావళి పండగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, రాయితీలు ప్రకటిస్తాయన్నారు. మెగా లక్కీ డ్రాలతో పాటు ఉత్తమ స్టాళ్లకు అవార్డులు కూడా అందించనున్నట్లు వెల్లడించారు. దాదాపు 100 స్టాళ్లతో ఏర్పాటుచేసే ఈ ఫెస్ట్‌లో జీఎస్టీ సంస్కరణల ఫలాలపై మేధోమథన చర్చలు, సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ భాగస్వాములై ఈ ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని, స్థానిక వ్యాపారులు, ప్రజలు ఫెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

**సూపర్ జీఎస్టీతో ప్రతి కుటుంబానికి రూ. 12 వేల వరకు ఆదా**

సూపర్ జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు దాదాపు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు రూ. 250 కోట్లు – రూ. 300 కోట్లు ఆదా అవుతుండగా ప్రతికుటుంబానికి




నెలకు రూ. 6 వేలు నుంచి రూ. 12 వేల వరకు ఆదా అవుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలపై గతంలో 28 శాతం జీఎస్టీ ఉండగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో అది 18 శాతానికి తగ్గిందన్నారు. సోలార్ వాటర్ హీటర్లు, కుట్టు మిషన్లు, వాకీటాకీలపై గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీ నేడు 5 శాతానికి తగ్గిందని.. అదేవిధంగా సబ్బులు, టూత్‌పేస్టులు, వంటనూనెలు, డిటర్జెంటులు వంటి నిత్యావసర ఎఫ్ఎంసీజీ వస్తువులపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది 5 శాతానికి తగ్గిందని వివరించారు. బీమా, ఆరోగ్య పాలసీలపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది నేడు సున్నా శాతం అయిందన్నారు. హస్తకళల ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్‌పై 12 శాతం ఉన్న జీఎస్టీ అయిదు శాతానికి తగ్గిందని.. మిక్సీలు, కుక్కర్లు, గ్రైండర్లు, ఫ్యాన్లు వంటి వస్తువులపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉంటే అది అయిదు శాతానికి తగ్గిందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

లిసూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌పై సమాచారం పొందాలన్నా, ఎవరైనా పాత ధరలకే వస్తువులు అమ్ముతున్నా కలెక్టరేట్‌లోని 9154970454 కమాండ్ కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ జహీర్, అసిస్టెంట్ కమిషనర్ ప్రజ్ఞా రాధిక, జిల్లా పరిశ్రమల అధికారి పి.మధు తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**- ఈనెల 13 వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**
**- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతి,ఎల్లో సింగం

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**ఈనెల 13 వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

ఈనెల 13 వ తేదీన సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగు తుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు



ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## షాపింగ్ కాంప్లెక్స్ గెస్ట్ రూమ్స్ శిలపలక ఆవిష్కరించిన తుడా చైర్మన్



తిరుపతి (ఎల్లో సింగం)

తొడ చైర్మన్ ను ఘనంగా సన్మానించిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం టీచర్స్ ఆపరేటర్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు, తుడా చైర్మన్ సేవలను ప్రశాసించిన స్కీమ్స్ డైరెక్టర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్ వి కుమార్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపిన తుడా చైర్మన్ తిరుపతి నలంద నగర్ లో నిర్మించిన కొత్త షాపింగ్ మరియు గెస్ట్ రూమ్స్ శిలపలక విష్కరణ ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి తుడ చైర్మన్ టిటిడి సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా సిమ్స్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్ వి కుమార్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు తుడా చైర్మన్ మాట్లాడుతూ నేను తుడా చైర్మన్ గా నాలుగు నెలలు కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశాను నలంద నగర్ లో ఏర్పాటు చేసిన షాపింగ్ కాంప్లెక్స్ గెస్ట్ రూమ్స్ చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు సందర్శకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలియజేశారు భవిష్యత్తులో తొడ ఉప్పరపల్లి రోడ్డు తిరుచానూరు టెంపుల్ రోడ్డు మరియు తిరుపతి ఔటర్ రింగ్ రోడ్డు వంటి ప్రాజెక్టులను రూపొందించడానికి ప్రణాళికలు చేస్తూ తిరుపతి నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను అన్నారు ఈ కార్యక్రమంలో నలంద నగర్ కాలనీ నివాసులు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్ అందజేత

### ఎమ్మెల్యే జయకృష్ణ

సీతంపేట అక్టోబర్ 12(ఎల్లోసింగం)

పేదలకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కృష్ణ అన్నారు.వీరఘట్టం మండల పరిధిలోని యు వెంకంపేట గ్రామానికి చెందిన మునగపాక తౌడు కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 80,300వేల చెక్ ను ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేసారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన భాస్కర్ కృష్ణ రావు భాస్కరరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుడి కందుల శాంతికిరణ్ కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, పరామర్శ..

నందిగామ : ఎల్లో సింగం రిపోర్టార్

వీరులపాడు మండలం వెల్లంకి గ్రామానికి చెందిన గుడి కందుల శాంతి కిరణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా నందిగామ పట్టణం మార్చురీ నందు కూటమి నేతలతో కలిసి పార్థివదేహాన్ని సందర్శించి తన మృతికి సంతాపం తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .

# ఆలమ్ కొరతతో ఆగిన సత్యసాయి మంచినీరు...



దేవిపట్నం అక్టోబర్ 12 (ఎల్లో సింగం ప్రతినిధి)

:త్రాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోని కూటమి ప్రభుత్వం గత నాలుగు నెలల క్రితం సత్యసాయి త్రాగునీటి పథకం కార్మికులు 21 నెలల జీతాలు కోసం 35 రోజులు సమ్మె చేసినప్పటికీ జీతాలు అందని పరిస్థితి మనందరికీ తెలిసినదే రెండు నియోజకవర్గ ఎమ్మెల్యేలు తమ విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుంది. అంటే ఇది మాటల ప్రభుత్వమా చేతల ప్రభుత్వమా అనేది మనం అర్థం చేసుకోవాలి. కార్మికులు జీతాలు అందక ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి అని వారి ఆరోగ్యాలు బాగుండాలని ఆలోచనతో సిబ్బంది ఇబ్బంది పడిన ఏదో విధంగా నెట్టుకు రావడం జరుగుతుంది. మూలిగే నక్కపై తాటి పండు పడినట్టు గా ఫిల్టరైజేషన్ ప్రాసెస్ లో ఆలమ్ అయిపోయి నాలుగు రోజులు గడుస్తున్నా ఇప్పటికీ మెటీరియల్ రాక పోవడంతో గత నాలుగు రోజులుగా పథకం ఆగింది. ఇది కొత్త ఏమీ కాదు ఇప్పటికీ ఇది మూడోసారి కాంట్రాక్టర్లు బిల్లు రాక వారు పెట్టుబడులు పెట్టక ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్న విషయం అధికారులకు తెలిసిన ఏమీ చేయలేని పరిస్థితి అధికారులను అడిగితే కాంట్రాక్టర్ ఎన్ని సంవత్సరాలు పెట్టుబడి పెడతాడు కాంట్రాక్ట్ కి పేమెంట్స్ ఇవ్వడం లేదు కదా అనే విషయాన్ని అధికారులు స్పష్టంగా తెలియపరుస్తున్నారు. కార్మికులందరూ కూటమి ప్రభుత్వం వస్తే మన బ్రతుకులు మారతాయి అనుకొంటె ఆశలు అడిఅసలులవుతున్నాయి. సంబంధిత మినిస్టర్ పవన్ కళ్యాణ్, సత్య సాయి త్రాగునీటి పథకానికి తూర్పుగోదావరి 12 కోట్లు బకాయి ఉంటే జీతాలు, మెయింటినెన్స్ నిమిత్తం ఒక కోటి రూపాయలు విడుదల చేయడం సమంజసమా అవి కూడా విడుదల నోచుకోలేదు లేదు ఇలా నెలలు గడుస్తు ఉంటే మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది తప్ప మరొకటి లేదు, ఇప్పటికైనా శాఖ మాత్యులు స్పందిస్తారని ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వాన్ని నిరూపిస్తారని ప్రజలు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గురుదేవోభవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్



కంచికచర్ల ఎల్లో సింగం రిపోర్టార్

మండలంలోని మిక్ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసోసియేషన్ డెమోక్రటిక్ నందిగామ డివిజన్ ఆధ్వర్యంలో "గురుదేవోభవ" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ు "మనము అధునాతన సమాజంలో ఉన్నా, విలువలతో కూడిన విద్యే సమాజానికి దిశానిర్దేశం చేస్తుంది. కనీస వేతనాలతోనూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయులు నిజమైన మార్గదర్శకులు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైందని" అన్నారు.అదే విధంగా, "ప్రతి విద్యార్థి ఈ నవ సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రుల కలలని నిజం చేయాలని ఆకాంక్షిస్తున్నాను. ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు నా హృదయపూర్వక శు భాకాంక్షలు" అని తెలిపారు.ఈ కార్యక్రమానికి నందిగామ, చందర్లపాడు, కంచికచర్ల, వీరులపాడు, ఇబ్రహీంపట్నం, కొండపల్లి మండలాల నుంచి విచ్చేసిన ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అప్స ఏ స్టేట్ ప్రెసిడెంట్ గొల్లపూడి మోహన్ రావు,కంచికచర్ల మార్కెట్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు,విద్యాశాఖ అధికారులు, వివిధ విద్యాసంస్థల అధినేతలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ సొసైటీ కార్యాలయం కాంప్లెక్స్ లో పూజా సామాగ్రి దుకాణం ప్రారంభం

## రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ పట్టణంలోని కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం కాంప్లెక్స్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓం శ్రీ పూజా సామాగ్రి జనరల్ స్టోర్స్ పూజా దుకాణాన్ని ప్రారంభించారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, %జజూ% లక్ష్మీనారాయణ, నాయకులు కొండం వెంకన్న, ఆచార్యులు, జమ్ముల సీతారాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# "విజయనగరం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం"





విజయనగరం ఎల్లో సింగం న్యూస్

"విజయనగరం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం"పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా గౌరవ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు హాజరైనారు. ఈ సందర్భంగా పట్టణ మరియు మండల పార్టీ నూతన కమిటీలను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రకటించారు. పట్టణ మరియు మండల పార్టీ అధ్యక్షులుగా శ్రీ గంటా రవి , శ్రీ గంటా పోలినాయుడు , పట్టణ మరియు మండల పార్టీ ప్రధాన కార్యదర్శులుగా శ్రీ పీతల కోదండరామ్, శ్రీ పాశి అప్పలనాయుడు నియమించడం జరిగింది. అదేవిధంగా నియోజకవర్గ, పట్టణ మరియు మండల అనుబంధ కమిటీలను కూడా ప్రకటించడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

మండలం లో కమ్మవారిపాలెం గ్రామం నందు కిలారి నరసింహారావు మేనల్లుడు రిసెప్షన్ వేడుకకు హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కూటమినేతలు పాల్గొన్నారు





కుప్పం ఎల్లో సింగం

కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం నందు అమ్మవారికి వెండితో సుమారు 27 కేజీలు, 4 అడుగుల వెడల్పుతో 9 తలల నాగ పడగలు చేయించాలని దైవ సంకల్పం అయినది.. శ్రీమతి వెన్నెల శ్రీ శరవన గారు పాతపేట, తిరుపతి గంగమ్మ దేవస్థాన బోర్డు సభ్యులు తమ వద్ద ఉన్న 49.6 గ్రాముల పాత వెండిని అమ్మవారికి సమర్పించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ???? చైర్మన్ %దీవీఖ% రవిచంద్రబాబు మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు

## దేవిపట్నం మండల భారత్ ఆదీవాసీ పార్టీ మండల అధ్యక్షులుగా చవలం. విద్యాసాగర్




దేవీపట్నం అక్టోబర్ 12 (ఎల్లో సింగం ప్రతినిది):

రంపచోడవరం నియోజక వర్గం భారత్ ఆదీవాసీ పార్టీ ఇంచార్జి మద్దిటి అంజిరెడ్డి అధ్యర్యంలో దేవీపట్నం మండల అధ్యక్షులుగా చవళం విద్యాసాగర్ ని నియమించటం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో 1/70 ఆక్ట్ ప్రకారం గిరిజం హక్కుల చట్టాలను కాపాడడంలో ప్రధాన పాత్ర పోషిస్తానని తెలియ జేశారు కాపాడ డంలో ప్రధాన పాత్ర పోషిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో తెల్లం శేఖర్,%ఎ%.రామవరం మండల అధ్యక్షుడు. అడ్డతీగల మండల అధ్యక్షుడు. గంగవరం మండలం అధ్యక్షుడు. మారేడు మిల్లీ మండల అధ్యక్షుడు.పాల్గొనటం జరిగింది.

# దీపావళి టపాసుల దుకాణదారులు పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి

## ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లా సింగం

కొత్తగూడెం : దీపావళి పండుగ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు.దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజనల్ స్థాయి పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఎవరయినా సంబంధిత డివిజనల్ పోలీస్ అధికారి నుండి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు - 1884 మరియు రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడును,టపాకాయల దుకాణాదారులు తప్పక ఈ క్రింది నిబంధనలు పాటించాలి.టపాకాయల దుకాణాలు సంబందిత నిర్ణయించిన ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందుపర్చాలి,ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు,జనావాస ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు.అదేవిధంగా కళ్యాణ మండపాలలో మరియు సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదు,తాత్కాలిక టపాకాయల దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండా దుకాణదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి,సంభంధిత అన్ని శాఖల నుండి అనుమతి పత్రాలను పొందిన తర్వాతనే దుకాణాలను ఏర్పాటు చేసుకోవలీ, దుకాణదారులు తమ సమీపంలో ఇసుక మరియు తగినంత నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.

# కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రధానమంత్రి దన్ ధన్య కృషి యోజన కార్యక్రమం

## కె.వి.కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి భరత్ ,జిల్లా వ్యవసాయ అధికారి రాంబాబు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : చుంచుపల్లి మండలం శ్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీలో గల కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో ప్రధానమంత్రి ధన్ ధన్య కృషి యోజన అనే కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమాంలో ప్రోగ్రాము కోఆర్డినేటర్ డా. టి. భరత్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను సద్వినియోగం పడుచుకోవాలని ఆలాగే భూమిలో భూసారం పెంచుకోవాలని తెలపటం జరిగినది. ఈ కార్యక్రమాంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ రైతులు యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలని తెలపటం జరిగినది. ఈ కార్యక్రమాంలో విస్తరణ శాస్త్రవేత్త డా. ఎన్. హేమ శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి. శివ, డిడిఏ సరితా, మణుగూరు ఏడిఏ తాతారావు, ఎల్లందు ఏడిఏ



లాల్ చాంద్, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు 250 మంది రైతులు పాల్గొనడం జరిగినది.



కుప్పం ఎల్లోసింగం

కుప్పం మండలం కృష్ణ దాసనపల్లి పంచాయతీ రాజనం చెరువు మరువా సందర్భంగా ఈ చెరువుకు హంద్రి నివా కాలువ ద్వారా మాన్యశ్రీ మన ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో, %+శీజ్ ఔసఌ్రా ఐతీ%.కంచర్ల శ్రీకాంత్ సార్ గారు, %ూతీఱ.ాూ్రూ=ుజ ఎఱఎవ జష్ట్రుఱతీఝఅ% పి.ఎస్.మునిరత్నం,%ూతీఱ ్రావీఖ ఖణూ జష్ట్రుఱతీఝఅ ఐతీ%.సురేష్ సార్,ఆధ్వర్యం లో హంద్రీ నీవా కాలువ ద్వారా నీరు వచ్చి ఈ చెరువు ఈరోజు మొత్తం నిండుకుండ లాగా నిండి ఆ ఏరియాలో ఉన్నటువంటి అన్ని చెరువులు నిండి ఒక్క రామదాసు చెరువు మాత్రం అర్ధ చెరువు నిండింది.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్నటువంటి సీనియర్ నాయకులు అదేవిధంగా క్లస్టర్ ఇంచార్జిలు కో క్లస్టర్ ఇంచార్జీలు యూనిట్ ఇన్చార్జిలు కృష్ణ దాసనపల్లి పంచాయతీకి సంబంధించినటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా ఈరోజు జలా హారతి కార్యక్రమం జరిగింది. అదేవిధంగా గ్రామ దేవతకు ఈరోజు మేకపోతు ను బలి ఇచ్చి ఘనంగా ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు కృష్ణ దాసనపల్లి పంచాయతీ సంబంధించి నటువంటి తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కూడా పెద్ద ఎత్తున కార్యక్రమ లో పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆదివాసి డీఎస్సీ కై చలో రంపచోడవరం కార్యక్రమానికి అందరూ హాజరు కావాలి

## హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్ర ప్రదేశ్,

రంపచోడవరం అక్టోబర్ 12 (ఎల్లో సింగం ప్రతినిధి):

సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధి పల్లాల లచ్చిరెడ్డి, ఏఐకేఎంఎస్ ప్రతినిధి కుంజం దూలన్న, భారత ఆదివాసి పార్టీ రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ మద్దేటి అంజిరెడ్డి పి ఓ డబ్ల్యు ప్రతినిధులు పల్లాల అనసూయ, సాధ లా చిలకమ్మా సంఘీభావం తెలియజేసారు. వారు మాట్లాడుతూఈ నెల 13 వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం ఐటీడీఏ ముందు జరిగే ర్యాలీ మరియు ముట్టడి కార్యక్రమానికి అభ్యుదయ వాదులందరూ తరలి రావాలని హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిస పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ మూడు బదులుగా మరో కొత్త జీవో ప్రకటించి ఆదివాసీ నిరుద్యోగులకు100 శాతం ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని,తక్షణమే ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం ప్రకటించాలని,ఆదివాసీ నిరుద్యోగులకు 2025 జనరల్ డిఎస్సి లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడంతో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కావున తక్షణమే ఆదివాసి నిరుద్యోగులు కొరకు ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని, మరియు షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలైన 1/59,1/70 చట్టం,పెసా చట్టం, 2013 పోలవరం భూ



సేకరణ చట్టం మొదలైన చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని ఈనెల 13వ తేదీన రంపచోడవరం ఐటిడిఏ నందు ధర్నా మరియు ర్యాలీ కార్యక్రమం శాంతియుతంగా జరగబోయే నిరసనకు అందరూ తప్పనిసరిగా వచ్చి ఆదివాసీల హక్కులు చట్టాలు పరిరక్షణ కోసం అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి రైట్స్ ఫారం అధ్యక్షుడు ఈక నరసన్న దొర ఆదివాసి డెవలప్మెంట్ ఫారం అధ్యక్షులు చొల్లాం వీరబాబు పిడిఎస్యు ప్రతినిధి పల్లాల అశోక్ మొదలైన వారు పాల్గొన్నారు.

# ఊరు యువకులు ఏకమయ్యారు రోడ్డు బాగు చేసుకున్నారు!



సీతంపేట అక్టోబర్ 12(ఎల్లోసింగం)

ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు.. అని ఎదురు చూడలేదు ఆ గ్రామ యువకులంతా కలిసి ఒక మాట అనుకున్నారు. రోడ్డు బాగు చేసుకున్నారు! అనుకున్నట్లుగానే రోడ్డును బాగుచేసుకున్నారు. కురిసిన భారీ వర్షాలకు సీతంపేట మండలం గడిగుజ్జి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వంతెనపై మట్టి దిబ్బలు కుప్పలు తెప్పలుగా పెరుగు పోయ్యాయి దీంతో వాహనచోదకులు ప్రయాణించేందుకు కూడా వీలు లేకుండా ప్రమాదకరం మారింది దీంతో గడిగుజ్జి గ్రామయువకులంతా ఆదివారం ఏకతాటిపైకి వచ్చారు.యువకులు అంత కలిసి ఏకంగా 4 గంటల పాటు కష్టపడి రహదారిని బాగు చేసుకున్నారు. మారుమూల గిరిజన గ్రామస్తుల ఆలోచనకు హ్యాట్సాప్.. అంటూ పలువురు పొగడ్తల వర్షం కురిపించారు.

# ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు %-% భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు %-% భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు.ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.




YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in